# రెవెన్యూ సదస్సులంటే లెక్కలేదు

అధికారి శాతం ఫిర్యాదులు ఆ శాఖవే

**ఈనాడు డిజిటల్, తిరుపతి:** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు మొత్తం 150 అర్జీలు రాగా అందులో రెవెన్యూకు చెందినవే 94 ఉండటం గమనార్హం. జేసీ శుభం బన్సల్, డీఆర్వో నరసింహులుతో కలిసి కలెక్టర్ వేంకటేశ్వర్ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అత్యంత ప్రాధాన్యత నిచ్చి గడువులోగా సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన పలువురు బాధితులు 'ఈనాడు'తో మాట్లాడారు. ఒకప్పుడు రెవెన్యూ సదస్సులు గ్రామాలో నిర్వహించి అర్జీలు స్వీకరిస్తున్న బాధితులు తిరిగి కలెక్టరేట్‌కు కలిసేందుకు వస్తున్నారు. గ్రామాలో అర్జీలు తీసుకున్నా పరిష్కారం చూపించలేదని, అధికారులు వాటిని లెక్కచేయడం లేదని వాపోయారు.

**కోర్టు మారిపోయి అయోమయం : బాధిత విద్యార్థులు..** 2020లో ఇంటర్ పూర్తిచేసిన మేమెంతా వెంకటగిరిలోని విశ్వోదయ ప్రజుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందాం. బీఎస్సీ ఎంఎల్టీ కోర్సులో ప్రవేశం పొందితే, మాకు మాత్రం బీఎస్సీ ఒకేషన్ ఎంఎల్టీ కోర్సు పేరుతో ప్రవేశం ఇచ్చారు. తీరా కోర్సు పూర్తి చేసుకొని ప్రువప ఫ్రాలు తీసుకునే సమయంలో మార్క్స్ షీట్‌లో ఒకలా, ఫైనల్ మెమోలో మరోలా ఉంది. 120 మంది విద్యార్థులం ఇదే సమస్యతో బాధపడుతున్నాం. భవిష్యత్తులో ప్రభుత్వ పోటీ పరీక్షలు రాసే సందర్భంలో ఇబ్బందులు తలెత్తిన పరిస్థితి. సమస్యను రెండునెలల కిందట మంత్రి లోకేశ్‌కు కలిశాం. ఇప్పుడు మానవ హక్కుల సంఘం నేతలతో కలిసి కలెక్టరేట్ అర్జీ ఇచ్చేందుకు వచ్చాం.

బాధితుల అర్జీ పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

## సీఎం సహనిధి కోసం..

నాకు 2023 జనవరిలో పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మంచాన పడ్డా. చికిత్స కోసం ఇప్పటికే రూ.5 లక్షలకు పైగా అప్పులు చేశా. భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఇల్లు గడవడం కష్టంగా మారింది. గతంలో సీఎం రిలీఫ్ పండ్‌కు దరఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు రాలేదు. కలెక్టర్‌ను కలిసి నా గోడును వినిపించేందుకు వచ్చా.

**- మునిరాజా, తనయావి, దొరవారిసత్రం**

# కరవు తీరేలా.. కొత్తిమీర సాగు

విపణిలో ఆశాజనకంగా ధర

**పుంగనూరు, నూస్‌టుడే:** ఏ పంట అయినా లాభసాటిగా ఉండాలంటే ప్రజాళికా బద్ధంగా సాగు చేయాలి. విత్తనం నుంచి దిగుబడి వరకు శ్రద్ధ చూపితే మెరుగైన ఫలితాలు చూడొచ్చని నిరూపిస్తున్నారు పుంగనూరు మండలం కమతం పల్లకు చెందిన రైతు హేమచంద్ర. తక్కువ పెట్టుబడితో కొత్తిమీరలో నాణ్యత, అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

**27ఎకరాల్లో సాగు:** ఏటా టమాటా సాగు చేస్తూ గత ఏడాది వైరస్ వ్యాప్తితో పంటల సాగు నిలిపేశారు. వరిపైరుకు ఖర్చు ఎక్కువ అదాయం తక్కువని భావించారు. దాదేళ్ల కిందట ఎకరా పొలంలో కొత్తిమీర సాగుకు రూ.10వేలు ఖర్చు చేయగా దిగుబడుకు రూ.60వేలు ఆదాయం వచ్చింది. ఆ అనుభవం గుర్తుకు రావడంతో తనకున్న 27 ఎకరాల్లో కొత్తిమీర సాగుకు శ్రీకారం చుట్టారు. దుక్కులు చేయడానికి, విత్తనాలకు, రసాయనిక సేంద్రియ ఎరువులు, కూలీలకు ఎకరాకు రూ.30వేలు వెచ్చించారు. సరాసరి రూ.9లక్షలు ఖర్చు చేశారు కోత మొదలైంది.. ఐస్తా కొత్తిమీర ధర రూ.1000 నుంచి రూ.300కు పడిపోయింది. ఆ సమయంలో వెరవకుండా కలుపుతీయడానికి మందులు పిచికారీ చేయకుండా కూలీల చేతనే చేయించారు. ఎరువులు ఓ మోతాదులో వినియోగించారు. పంట ఏపుగా పెరగడంతో పాటు వ్యాపారులు ముందుకు వచ్చారు. ధర రూ.1000 నుంచి రూ.1200, రూ.1300లంటూ రూ.1500కు చేరుకుంది. దీంతో ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడులు రూ.9లక్షలు వచ్చాయి. ఇంకో 1000బస్తాల దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. ఐతే ధర రూ.1000-రూ.1500 మధ్య ఉన్నా సరాసరి రూ.10లక్షలు వస్తోందంటున్నారు.

**తోట వద్దకే వ్యాపారులు:** ఎక్కువ విస్తీర్ణంలో ఒకే తోట కొత్తిమీర సాగు చేయడం, తోట ఏపుగా పెరగడం, నాణ్యత ఉండటంతో వ్యాపారులు తోట వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. బస్తా(50కేజ్లు) ధర రూ.1200 నుంచి రూ.1500 వరకు పలుకుతోంది.

**పంటపై నిరంతరం శ్రద్ధ చూపాలి:** విత్తనం ఎంపిక నుంచి విత్తడం, నీళ్లు పెట్టడం, మొలక దశ నుంచి ప్రతి దశలో వచ్చే తెగుళ్ల నివారణపై శ్రద్ధ చూపాలి. కూలీలతో కలుపు తీయిస్తే దిగుబడులు పెరుగుతాయి. **- హేమచంద్ర, రైతు, కమతంపల్లె**

## ప్రశ్న జవాబు

**రేణిగుంట, నూస్‌టుడే:** వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానాలు చెప్పిన మండల వ్యవసాయాధికారి సునీల్‌కుమార్.

**ప్రశ్న:** వరి, వేరుశెనగ మామిడి పంటలకు పంటల బీమా చేసుకోవడం ఎలా? చివరి తేదీ ఎప్పుడు, అర్హతలు ఏమిటి?

**- అయ్యప్పు, రైతు, కరకంబాడి**

**జవాబు:** వేరుశెనగ, మామిడి పంటలకు అక్టోబర్ 2024 తరువాత పంట రుణం తీసుకున్న రైతులందరూ అర్హులు. పంట రుణం లేని కౌలుదారులు కామన్ సర్వీస్ సెంటర్‌లో ఎకరా మామిడికి రూ.1750, ఎకరా వేరుశెనగకు రూ.450లు, ఎకరా వరికి రూ.640 ఎకరాకు వారి ఆధార్, బ్యాంకు పాసు పుస్తకం, పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని వెళ్లి నమోదు చేసుకోవాలి.

**- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట**

## రైతేరాజు

# కన్నీటి నుంచి కాపాడుకుందాం

నష్టపోయిన పంట పరిశీలిస్తున్న అధికారులు

**పుత్తూరు, నూస్‌టుడే:** వెయింజల్ తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో పొలాల్లో నీరు నిలిచి వరి, మిరప, వేరుసెనగ తదితర పంటలకు నష్టం వాటిల్లింది. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు తెగుళ్లు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్‌రాజు తెలిపారు.

**మిరప:** ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు తేరుకోడానికి లీటరు నీటికి పది గ్రా.యూరియాతో పాటు 10గ్రా. పంచదార కలిపిన ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. మొక్కలు వాడినట్లయితే లీటరు నీటికి బదు గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేయాలి. చేరుకుళ్లు ఆశ్చే కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రా. కార్బండెజిమ్‌10 గ్రా. పది లీటర్ల నీటిలో కలిపి మొక్కల మొదళ్ల వద్ద పోయాలి. **వేరుసెనగ:** వర్షా కాలంలో పంట దశలో ఉన్న వేరుసెనగ పంట విత్తనం వేసిన 2-3 రోజుల వయసులో ఉన్నప్పుడు మూడు రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే మొలక శాతం తగ్గుతుంది. నీటిని పూర్తిగా బయటకు తీసి వేరుతనవల్ల విత్తనానికి ఎటువంటి నష్టం జరగదు. నీరు బయటకు వెళ్లేందుకు బోదెలు ఏర్పాటు చేసుకోవాలి.

# వర్షాల్లో వరి సంరక్షణ ఇలా



రమేష్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, నూస్‌టుడే:** తుపాను కారణంగా వరి పొలాలను వర్షపు నీరు ముంచెత్తింది. ఈ పరిస్థితుల్లో పంటను ఏ విధంగా కాపాడుకోవాలో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు రమేష్‌రెడ్డి సమాధానాలు..

**ప్రశ్న: వర్షం ముంచెత్తిన వరిని ఏ విధంగా కాపాడుకోవాలి?**

**సమాధానం:** వరి సాగు చేసి పక్షం రోజులు పూర్తయ్యాక నీళ్లు నాలుగైదు రోజులు నిలబడి ఉన్నా పంటకు ఇబ్బంది ఉండదు. నారు దశలో నారు మడి కుళ్లి పోవడం, వేసిన విత్తనాలు వర్షం తీవ్రతకు నేలపై తేలియాడే అవకాశముంది. ఈ పరిస్థితి ఉంటే మళ్లీ కొత్తగా సాగు ప్రారంభించాల్సిందే.

**ప్ర: నారుమడి సిద్ధం చేయడంలో జాగ్రత్తలు ఏమిటి?**

**స:** వరి సాగులో నారుమడి ఎంతో ప్రాధాన్యం. దమ్ము చేశాక 10 మీటర్లు పొడవు, ఒక మీటరు వెడల్పుతో నారుమడిని తయారు చేసుకోవాలి. నీరు, పోషకాలు బయటకు వెళ్లకుండా గట్లు పటిష్టం చేయాలి. మడులు ఎత్తుగా ఉండటంతో పాటు వాటి మధ్య దూరం 20 సెంటీమీటర్లు ఉండేలా కాలువలు తీస్తే ఫలితం బాగుంటుంది.

**ప్ర: విత్తన శుద్ధి ఎలా చేయాలి?**

**స:** విత్తనశుద్ధిని బట్టి దిగుబడి ఉంటుంది. కిలో విత్తనానికి 2.5 గ్రాముల కార్బండెజిమ్ కలిపి 24 గంటల తరువాత చల్లకోవాలి. అదేరుంచ నారుమళ్లయితే లీటరు నీటికి 1 గ్రాము కార్బండెజిమ్ కలిపి రోజంతా నానబెట్టి మళ్లీ మొలకలను చల్లకోవాలి. పది లీటర్ల నీటిలో 1.5 కిలోల ఉప్పు కలిపి విత్తనాలను నానబెట్టాలి.

**ప్ర: వరిలో ఎలాంటి సస్యరక్షణ చేపట్టాలి?**

**స:** నారు తీయడానికి వారం రోజులు ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల కార్బోహ్యూరాన్ గుళికలు చల్లకోవాలి. జింక్‌లోపం రాకుండా ఉండేందుకు జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేసుకుంటే మంచిది.

# 30 నుంచి శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల, నూస్‌టుడే:** శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 30 నుంచి 2024 జనవరి 23వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు మనంగా జరగనున్నాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్ఠిగానం చేస్తారు.

# జిల్లా సైన్స్ సెంటర్‌లో డ్రోన్ తయారీపై శిక్షణ

**తిరుపతి (జీవకోన), నూస్‌టుడే:** తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని విద్యార్థులకు డ్రోన్ సాంకేతికతపై క్రియేటివ్ ఎలివిటీ కోర్సులు అందిస్తున్నట్లు ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస నెల్లూరా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నేర్చుకోండి... అన్వేషించండి.. సృష్టి అనే కాన్సెప్ట్‌తో జూనియర్ డ్రోన్ మాస్టర్ పేరుతో జనవరి 10 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులపాటు డ్రోన్ తయారీ, నియంత్రించడంపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ ప్రారంభ మైందని, https://tinyurl.com/RSCTDRONE లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు అర్హులని, వివరాలకు 0877- 2286202 /203లో సంప్రదించాలన్నారు.

**వెన్‌కాబ్ చికెన్ ధరలు**

| | |
|---|---|
| బ్రాయిలర్ (రైతు ధర) | 95 |
| రిటైల్ | 117 |
| లేయర్ | 105 |
| బ్రాయిలర్స్ | 170 |
| బ్రాయిలర్స్ స్కిన్ లెస్ | 193 |
| లేయర్ మాంసం | 178 |

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారి ఆలయం ఎదుట మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం వేలుమణి ● ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్

**తిరుమల, నూస్‌టుడే:** శ్రీవారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఉదయం బీఏవీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారి మూలమూర్తిని మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం వేలుమణి, ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్, ఉడిపి, చిత్తూపూర్ మఠం, శ్రీ విద్యోధర తీర్థ స్వామీజీ, తమిళనాడు మాజీ సీఎం సతీమణి రత్న సతీశ స్వామి దర్శించుకున్నారు. ప్రముఖులకు తిరిగి ఆలయ మర్యాదలతో శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తిరిగి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయమూర్తులకు కార్యశాల

జ్యోతి వెలిగిస్తున్న న్యాయమూర్తి జి.రామగోపాల్

**తిరుపతి (రూరల్), నూస్‌టుడే:** నెల్లూరు, రాయలసీమ ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన పలువురు న్యాయమూర్తులకు మధ్యవర్తిత్వపు కార్యశాలను తిరుపతిలోని తితిదే శ్వేత భవనంలో సోమవారం ప్రారంభించినట్లు మండల న్యాయసేవాధికార సంస్థ ఫైర్సన్, మూడో అదనపు జిల్లా సెషన్సు జడ్జి ఎం.గురునాథ్ సోమవారం తెలిపారు. కార్యక్రమాన్ని తిరుపతి ప్రాసిటీ కోర్టు, ఆయితే అదనపు జిల్లా సెషన్సు జడ్జి జి.రామగోపాల్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సీనియర్ ట్రైనర్ హరీష్ దుదాని, మహిళా ట్రైనర్ గిరిజాలా సింగ్‌లు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉమ్మడి ఖనంతపురం జిల్లా ఏడో అదనపు జిల్లా సెషన్సు జడ్జి టి.హరిత, ఉమ్మడి కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రాసిటీ కోర్టు, ఆరో అదనపు జిల్లా సెషన్సు జడ్జి కె.వెంకట నాగసవన్ తదితరులు హాజరయ్యారు.


**IN THE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE : (JUNIOR DIVISION) TIRUPATI:**
I.A.NO. 311 OF 2017
O.S. No. 152 OF 2017

**Between:**
A. Radhakrishna & 2 others ...Petitioners/Plaintiffs
**And:**
K. Rajagopal & 8 others ...Respondents/Defendants

**I.A. NOTICES & SUIT SUMMONS TO RESPONDENT NO. 6 to 9**

**D-6: V.Krishnappa** S/o Late V. Ramana, Hindu, Aged about 72 years, retired Employee,residing at D.No.1-4-468/2, Kummara Thopu, Tirupati, Tirupati District.
**D-7: V.Madan Mohan,** S/o V.Krishnappa, Hindu aged about 49 years, Employee, residing at D.No. 10-168, Samatha Nagar, Vedantha Puram Panchayath, Oteru, Tirupati, Tirupathi District.
**D-8: K.Yasodha** W/o K.Reddeppa, Hindu aged about 39 years, residing at D.No.1-4-468/A, Kummara Thopu, Tirupati, Titupati District.
**D-9: V.Kalyan Kumar,** S/o Late V.Gunasekhar, Hindu, Aged about 26 years, residing at D.No. 1-4-468/A, Kummara Thopu, Tirupati, Tirupati District.

The above suit which was filed Petitioners/Plaintiffs against you and 8 others for permanent injunction to the plaint schedule properties. In the said suit the present I.A. 311 OF 2017 is filed seeking temporary injunction against you and 8 others, which is stands posted to 27-01-2025 for your appearance either in person or through Advocate to raise objections if any" else the matter will be decided exparte.

**J.DEVARAJU, B.A., B.Ed., LLB, ADVOCATE**
**D.No.18-8-99/D3, Madhura Nagar, Tirupati, CELL NO.9573068377**



**IN THE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE : (JUNIOR DIVISION) TIRUPATI:**
**O.S. No. 152 OF 2017**

**Between:**
A. Radhakrishna & 2 others ... Plaintiffs
**And:**
K. Rajagopal & 8 others ... Defendants

**SUIT SUMMONS TO DEFENDANT NO. 6 to 9**

**D-6:V.Krishnappa** S/o Late V.Ramana, Hindu, Aged about 72 years, retired Employee, residing at D.No. 1-4-468/2, Kummara thopu, Tirupati, Tirupati District.
**D-7: V.Madan Mohan** S/o V.Krishnappa, Hindu aged about 49 years, Employee, residing at D.No. 10-168, Samatha Nagar, Vedantha Puram Panchayath, Oteru, Tirupati, Tirupathi District.
**D-8: K.Yasodha** W/o K.Reddeppa, Hindu aged about 39 years, residing at D.No.1-4-468/A, Kummara Thopu, Tirupati, Titupati District.
**D-9: V.Kalyan Kumar,** S/o Late V.Gunasekhar, Hindu, Aged about 26 years, residing at D.No. 1-4-468/A, Kummara Thopu, Tirupati, Tirupati District.
The above suit which was filed plaintiffs against you and 8 Others for permanent injunction to the plaint schedule properties is stands posted to 27-01-2025 for your appearance either in person or through Advocate to raise objections if any. o.IHO the matter will be decided exparte.

**J.DEVARAJU, B.A., B.Ed., LLB, ADVOCATE**
**D.No.18-8-99/D3, Madhura Nagar, Tirupati, CELL NO.9573068377**


# పుత్తూరులో 18.75 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

**పుత్తూరు, నూస్‌టుడే:** అక్రమంగా ఐషర్ వాహనంలో తరలిస్తున్న 18.75 టన్నుల రేషన్ బియ్యాన్ని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యదళం సోమవారం పరమేశ్వరమంగళం వద్ద స్వాధీనం చేసుకుంది. సీఐ సురేంద్రనాయుడి కథనం మేరకు.. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమాల నిరోధానికి తిరుపతి ఎస్పీ ప్రత్యేక కార్యదళం ఏర్పాటు చేశారు. పుత్తూరు డీఎస్పీ రవికుమార్ నేతృత్వంలో ప్రత్యేక కార్యదళం, పుత్తూరు ఎఎస్ఐ భాస్కర్ బృందం నగరి నుంచి పుత్తూరు వస్తున్న వాహనాలు పరమేశ్వర మంగళం వద్ద రాజస్థాన్ డాబా సమీపాన తనిఖీ చేశారు. ఆ సమయంలో నగరి నుంచి పుత్తూరు వస్తున్న ఐషర్ వాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వాహనం, డ్రైవర్ యువరాజ్‌ను అదుపులోకి తీసుకుని పుత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆపై బియ్యాన్ని పుత్తూరులోని పౌరసరఫరాలశాఖ గోదాంకు తరలించి తూకం వేయగా.. 18.75 టన్నులు ఉన్నాయి. వీటి విలువ రూ.8.62 లక్షలు. పట్టుబడిన బియ్యం కర్ణాటక రాష్ట్రంలోని బంగారుపేటకు తరలిస్తున్నట్లు డ్రైవర్ వెల్లడించాడు. ఈ అక్రమ రవాణాలో నగరికి చెందిన బాల, గజేష్, పొన్నుస్వామి, బంగారుపేట మిల్లు యజమాని ఉన్నట్లు వివరణలో గుర్తించాం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం' అని సీఐ వివరించారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

# ఏనుగుల దాడుల నుంచి పంటలు కాపాడండి

**భాకరాపేట, నూస్‌టుడే:** ఏనుగుల దాడుల నుంచి తమ పంటలు కాపాడాలని సోమవారం బాకరాపేట బస్టాండ్ వద్ద పలు గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేశారు. నెలరోజులుగా ఏనుగులు తమ పంటలను నాశనం చేస్తున్నాయని, రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందని వాపోయారు. ఇంత జరుగుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, ఏనుగులు అడవిలోకి మళ్లించాలని కోరినా స్పందించడం లేదని వాపోయారు. పోలీసుల సూచన మేరకు రైతులు ర్యాలీగా అటవీశాఖ కార్యాలయానికి చేరుకుని అక్కడ ఆందోళన చేపట్టారు. అటవీ అధికారి వెంకట రమణను నిలదీశారు. పరిహారం సైతం రావడం లేదన్నారు. వారంరోజుల్లో ఏనుగులను అడవిలోకి తరిమేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అటవీ సహిరాధ్యులే కంద కాలు తీయడానికి సిద్ధపడకు పంపామని, ఉద్యానశాఖ అధికారులు నష్టపరిహారాన్ని మదింపు చేయాల్సి ఉందని తెలిపారు.

# కలుషితాహారం తిని 13 మందికి అస్వస్థత



ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి, నూస్‌టుడే:** వెంకటగిరి మండలం చెరికపాడులో సోమవారం వరినాట్లు వేసేందుకు వచ్చిన 13 మంది కూలీలు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారు. గుర్తించిన స్థానికులు హుటాహుటిన పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడి వైద్యులు, సిబ్బంది వీరి పట్ల అనుచితంగా ప్రవర్తించడంతో బాధితులను ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

**అనుచితంగా వ్యవహరించడం తగదు: ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రైవేటు వైద్యశాలకు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ క్రమంలో గ్రామస్థులు సీహెచ్‌సీలో సిబ్బంది వ్యవహరించిన తీరును ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆగ్రహించిన ఎమ్మెల్యే నేరుగా ఆసుపత్రికి చేరుకుని బాధితుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరించడం ఏమిటంటూ వైద్యులను నిలదీశారు. డీసీహెచ్‌ఎస్‌తో చరవాణి ద్వారా ఎమ్మెల్యే సమాచారం అందించారు. తక్షణమే సిబ్బందిపై విచారణ చేపట్టాలన్నారు. నాయకులు రాజేశ్వరరావు, గంగాధర్, కేపీకే ప్రసాద్, ఆనంద్, సీఐ వెంకటరమణ, ఎస్సై సుబ్బారావు పాల్గొన్నారు.

# జిల్లాలో మరో రెండు బార్‌ల ఏర్పాటు

**తిరుపతి (నేరవిభాగం), నూస్‌టుడే:** నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీల పరిధిలో రెండు బార్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 2024 డిసెంబర్ నుంచి 2025 ఆగస్టు వరకు తొమ్మిది నెలల కాలానికి లైసెన్సులు మంజూరు చేయనున్నామని, వివరాలకు గూడూర్ డివిజన్లోని ఎక్సైజ్ కార్యాలయాలను సంప్రదించాలని కోరారు.


**LIC HFL** LIC HOUSING FINANCE LTD with you, for your dream home

**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**1వ అంతస్తు, PMR ప్లాజా, విని మహల్ రోడ్, తిరుపతి-517501.**
**ఫోన్స్ : 0877-2223923 / 2224379 / 2227950**

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL)** వారి యొక్క అర్హత్వత అధికారిగా ఉన్న మే దగిన సంతకంగారుచు సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 సంచి చెప్పబడిన నిబంధనల మరియు అంటి సెక్షన్ 13(12)తో కలిపి చదువబడే 2దగా సెక్యూరిటీ ఇంటర్వెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల, 2002 యొక్క నిబంధన 3 కింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ తమ దగిన వేచ్చబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) నెల్లిరుచదలచిన బకాయి మొత్తములకు తిరిగి చెల్లించవలసినదిగా కోరుచూ దినాంకే నోటీసు జారీచేయబడ్డారు ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) నెల్లిరుచక్షే పరిపక్వమైనందున, ఈ దగిన చెప్పబడిన సంతకంగారుచు, ఈ దగిన చెప్పిన ఆస్తులను నందు పై పేర్కొన యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదువబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనం చేసికొనియున్నారు.

| లోన్ నెం. / ఋణగ్రహీత పేరు-ఋణగ్రహీత పేరు | స్థిరాస్తి వివరములు | రిజర్వుధర (మొ.) | ఫరాతత్తు (రిజర్వు ధరలో 10%) | బ్యాంక్ వివరములు (ధరాతత్తు జరిగి చెల్లించలేనట్లయ్యి) |
|---|---|---|---|---|
| లోన్ అకౌంట్ నెం. **711300007202 & 711300007521** ఋణగ్రహీత: **శ్రీమతి వడ్డు ఉదేవెల్లి** (ఋణగ్రహీత) విరియా అప్పిన్: **తిరుపతి** నంపర్కనివచలసిన నెం. **9849687856 & 9440754134** | **సెచ్చారు: రిజిస్ట్రేషన్ విభాగం దస్తావేజు నెం.3073/2017, నేదీ: 21-07-2017.** చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, రేణిగుంట సబ్‌జిల్లా, రేణిగుంట మండలం, కొళ్లాపల్లి గ్రామ అల్ తాతయ్య కాలవ గ్రామ సర్వే నెం.304/2ఎ/2 పైకి నందు మొత్తం యు॥ 0.48 సెంట్లలో యు॥ 0.17 సెంట్లలో యు॥ 0.04 సెంట్లు లేదా 193.60 చదరపు అడుగుల స్థలం మరియు అందులో డి.నెం.2-46 కలిగిన ఆర్.సి.సి. భవనమును నంబంధించిన యావదార్థ్య. **ఈ దగిన వేచ్చబడే: ఆస్తులు:** పిడ్డు రెడ్డి గారి పాపారెడ్డి గారి కుమార్తె గారి స్థలము మరియు పంట కాలవ; శ్రీమతి పిడ్డు రెడ్డి గారి పాపారెడ్డి గారి స్థలము; **భూమి:** పిడ్డు రెడ్డి గారి పాపారెడ్డి గారి స్థలము; **పేరుకు:** రోడ్డు తో పశ్చిమ వచ్చలో యు॥ 0.04 సెంట్లు లేదా 193.60 చదరపు అడుగుల స్థలము మరియు అందులో డి.నెం.2-46 కలిగి 885 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్‌ప్లస్ ఆర్.సి.సి. భవనము. | **బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-** | Beneficiary Name: **LIC Housing Finance Ltd** Branch Name: **AXIS BANK CENTRALIZED COLLECTION HUB** Account Number: **HFLESEWTP07202**, IFSC CODE: **UTIB0CCH274**, Property Id: **SEVWTP07202** |

| | |
|---|---|
| ఇ-వేలం యొక్క వెబ్‌సైట్ | https://bankauctions.in |
| ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం | 04.01.2025 ఉ॥ 10.00 గంటల నుండి సా॥ 05.00 గంటల మధ్యన |
| బిందరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది | 21.01.2025 సా॥ 05.00 గంటల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే) |
| ఇ-వేలం తేది మరియు సమయం | 22.01.2025 ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 01.00 గంటల వరకు |

ఇ-వేలం ద్వారా విక్రయం రేయు పైన చెప్పబడిన ఆస్తుల్ని / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 సంచి నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి పైన చెప్పబడిన బుణగ్రహీత(లు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారి ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "షత్రుత ఏమి ఉన్నదో అలాగే" మరియు "అశ్రుత ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల క్రిస్తర్ల నుండి ఆహ్వానించునున్నాము.

**వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి**

1) "షత్రుత ఏమి ఉన్నదో అలాగే", "శ్రుత ఏమి ఉన్నదో అదే", "ఎవైతే ఉన్నదో అద